## మొదటి పాఠం

## الدرس الأول

### పరిశుభ్రత, అపరిశుభ్రత

### الطهارة والنجاسة

**'నజాసత్' అంటేమిటి?** దేనితోనయితే ఒక ముస్లిం దూరంగా ఉండి, అది ఏ చోటనైనా అంటినచో కడుగుట విధిగా ఉందో దానినే 'నజాసత్' (అశుద్ధత) అంటారు.

బహిష్టు రక్తం లాంటి కనబడే మలినమేదైనా శరీరానికి లేదా బట్టలకు అంటినచో దానిని కడుగుట విధిగా ఉంది. కడిగిన తర్వాత దాని మర్క కనబడితే, అది తొలగడం కూడా కష్టంగా ఉంటే పాపం లేదు.

ఒక వేళ మలినం కానరానిదై ఉంటే, అది తొలిగిపోవుటకు దానిని ఒక్క సారి కడిగినా సరిపోతుంది.

ఇక నేలపై ఏదైనా మలినం పడిపోతే అక్కడ నీళ్ళు పారబోస్తే అది శుభ్రమవుతుంది. మలినము పలుచగా పారునటువంటిదైతే అది ఎండిపోయినచో నేల పరిశుభ్రమవుతుంది. ఒక వేళ పారనిదిగా ఉంటే దాన్ని తీసిపడేసిన తరువాతనే అది శుభ్రమవుతుంది.

పరిశుభ్రత పొందుటకు మరియు అశుద్ధతను దూరం చేయుటకు నీళ్ళు ఉపయోగించబడతాయి. అవి వర్షపు నీరు, సముద్రపు నీరు, బావుల నీళ్ళు, నదుల నీళ్ళు వగైరా. ఇంకా శుభ్రమైన వస్తువు నీళ్ళలో కలిసి అందులో ఏలాంటి మార్పు రాకుండా దాని అసలు రూపములో ఉండిపోతే అవి కూడా ఉపయోగించవచ్చును. ఇక ఏదైనా శుభ్రమైన వస్తువు నీళ్ళలో కలసి దాని అసలు రూపంలో మార్పు వచ్చి, నీళ్ళు అనలేని స్థితిలో ఉంటే వాటిని శుభ్రత కొరకు ఉపయోగించరాదు. ఉదా: చాయ్, కాఫీ, జ్యూస్.

కాని ఏదైనా అపరిశుభ్రమైన వస్తువు అందులో కలుషితమై దాని రంగు, రుచి, వాసనలో మార్పు వస్తే అవి ఉపయోగించరాదు. మార్పు రాని యెడల అవి ఉపయోగించవచ్చును.

అలాగే ఎవరైనా త్రాగిన తర్వాత మిగిలిన నీళ్ళు ఉపయోగించ వచ్చును. (కాని కుక్క లేక పంది ఎంగిలి చేసిన నీళ్ళు వాడరాదు).